తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ బుధవారం 17-04-2024 పేజీల్-12

## బిఎస్పీలో చేరనున్న మందా

### నాగర్ కర్నూలు నుంచి పోటీకి రెడీ



**నాగర్‌కర్నూల్,ఏప్రిల్16:** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథ్ బిఎస్పీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీని వీడనున్నారు. రేపు ఢిల్లీలో బీఎస్పీ అధినేత్రి మాయావతిని మందా జగన్నాథం కలవనున్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నుంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు.

# ధాన్యం కొనుగోళ్లకు చురుకుగా ఏర్పాట్లు

### ప్రభుత్వ ప్రకటనతో ఊపిరిపీల్చుకున్న రైతులు

## జిల్లాల్లో పక్కాగా ధాన్యం సేకరణ



హైదరాబాద్,ఏప్రిల్16: ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్ల అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో పాటు, సిఎస్ సమీక్షించిన ఆదేశాల మేరకు అధికారులు రంగం సిద్ధం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ ఉంచే వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందంటున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి

మిగతా 2లో..

## రామరాజ్యం సుభిక్షంగా సాగింది

### ధర్మాచారణలో రాముడే ముందున్నారు

### శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి

**హైదరాబాద్,ఏప్రిల్16:**
శ్రీరామచంద్రుడిలోని ఆదర్శ గుణగణాలు నేటికి చెప్పుకుంటున్నా మంటే రామాయణం గొప్పతనం అది. వాల్మీకి తాను చూసిన రాముడి చరిత్రను కళ్లకు కట్టినట్లుగా రామయయంణం ద్వారా మనకు తెలియ చేశారు. రాముడు ధర్మాన్ని ఆచరించాడు కనుక రామాయణం అయ్యింది. రాముడు లాంటి రాజు, భర్త,సీతలాంటి బార్య అంటే ఇలా ఉండాలని

మిగతా 2లో..



## నల్లగొండలో ప్రచారంలో కంచర్ల వెనుకంజ

### అభ్యర్థిని మార్చే యోచనలో బిఆర్ఎస్

### తెరపైకి ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి ?

**హైదరాబాద్,ఏప్రిల్16:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ పక్రియ ఏప్రిల్ 18న ప్రారంభమవుతుంది. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించి, ప్రచారాన్ని ప్రారంభించాయి. అయితే కాంగ్రెస్ మాత్రం ఖమ్మం, హైదరాబాద్, కరీంనగర్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. బీఆర్ఎస్, బీజేపీ అన్ని స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించింది. తాజాగా నల్గొండ ఎంపీ అభ్యర్థిని బీఆర్ఎస్ మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ తేరా చిన్నపరెడ్డిని తెరపైకి తీసుకుని వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితుల ఆధారంగా ఇక్కడి అభ్యర్థి కొంత బలహీనంగా ఉన్నారని, అభ్యర్థిని మారిస్తేనే పోటీలో ఉ ండగలుగుతామని బీఆర్ఎస్ భావిస్తోంది. దీంతో నల్గొండ ఎంపీ అభ్యర్థిగా ఇప్పటికే కంచర్ల కృష్ణారెడ్డిని

మిగతా 2లో..

## రైతులను నమ్ముకున్న కేసీఆర్

### వారిని పరామర్శిస్తూ ఎన్నికల ప్రచారం

### బస్సుయాత్రకు శ్రీకారం చుట్టేయత్నం

### 18న బిఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం

### కేసీఆర్ షెడ్యూల్ ఖరారు చేయనున్న పార్టీ

హైదరాబాద్,ఏప్రిల్16:
అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ప్రచారం చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. రాష్ట్ర రైతాంగం వద్దకు వెళ్లి నేరుగా వారి కష్టసుఖాలను తెలుసుకోవడానికి, వారికి భరోసానివ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. భారత రాష్ట్రసమితి అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులకు కూడా డబ్బులివ్వాలని కేసీఆర్



మిగతా 2లో..

## నల్లగొండలో ప్రచారంలో కంచర్ల వెనుకంజ

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ నిర్వహించిన సర్వేలో కృష్ణారెడ్డి వెనుకపడ్డారని తెలుస్తోంది. ఆయన ఏకంగా మూడో స్థానంలో ఉన్నారని.. ఇలా అయితే ఈ నియోజకవర్గంలో పోటీ ఇవ్వలేమని, అభ్యర్థిని మారిస్తే పోటీలో ఉండొచ్చనే ఆలోచన గులాబీ బాస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నల్గొండ ఎంపీ అభ్యర్థిగా కృష్ణారెడ్డి స్థానంలో మాజీ ఎమ్మెల్సీ తెరా చిన్నప్పరెడ్డిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థి మార్పుపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.చిన్నప్పరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తారా లేదా ఇంకా ఎవరినైనా కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకువస్తారా అనేది తెలియాల్సి ఉంది.

## రైతులను నమ్ముకున్న కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయించారు. ఈ నెల 18వ తేదీన తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరగనుంది. 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయబోతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు కేసీఆర్ బీ ఫారాలు అందజేయనున్నారు. ఎన్నికల ఖర్చు కోసం ఒక్కో అభ్యర్థికి రూ. 95 లక్షల చెక్‌లు ఇవ్వనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదే తరహాలో ఎన్నికల ఖర్చును సమకూర్చారు. అనంతరం పార్టీ నేతలతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 18వ తేదీ గురువారం జరగనున్న ఈ సమావేశంలో అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ పై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రస్తుతం ఏపీ సీఎం జగన్ కూడా బస్సు యాత్ర ద్వారా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి కీలకంగా మారాయి. మెరుగైన ఓట్లు, సీట్లు సాధించకపోతే బీఆర్ఎస్ స్థానాన్ని ఆక్రమించుకోవడానికి బీజేపీ రెడీగా ఉంది. బీఆర్ఎస్ పార్టీకి ఒకటి, రెండు సీట్లు కూడా రావని బీజేపీ, కాంగ్రెస్ నేతలు సవాళ్లు చేస్తున్నారు. పార్టీ నేతలు కూడా నమ్మకం కోల్పోయి వరుసగా గుడ్ బై చెబుతున్నారు. ఇలాంటి సమయం లో పార్టీ మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కేసీఆర్ సర్వశక్తులు ఒడ్డాల్సి ఉంది. ఇప్పటికే పార్టీని అనేక రకాల సమస్యలు చుట్టుముట్టాయి. కేసీఆర్ తుంటి గాయం కారణంగా ప్రచారం నిర్వహించడం కూడా సమస్యగా మారింది. అయినా బస్సు యాత్ర చేయాలని కేసీఆర్ ఓ నిర్ణయానికి వచ్చారు.మరోవైపు పార్టీ నేతలంతా తమ శక్తివంచన లేకుండా బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. హరీష్ రావు, కేటీఆర్ తో పాటు సీనియర్ నేతలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్, జహీరాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ సీట్లలో భారీ మెజార్టీ వచ్చిందని.. ఆయా స్థానాలతో పాటు కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి స్థానాలను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇకపోతే కేసీఆర్ కీలక అంశాలపై స్పందించడం లేదు. కాళేశ్వరం కుంగిపోవడం.. ఫోన్ ట్యాపింగ్ అంశాలపై తాను టీవీల్లో కూర్చుని ప్రజలకు అన్నీ చెబుతానన్నారు. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. కవిత అరెస్టుపైనా ఆయన స్పందించలేదు. వీటన్నింటిపై బస్సు యాత్రలో మాట్లాడతారన్న అభిప్రాయం వినిపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత కాళేశ్వరం, అప్పులు, అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేపట్టింది. అయితే దీనిని కప్పిపుచ్చుకేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు చింతిస్తున్నారని అంటూ కెటిఆర్, హరీష్ రావు తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిందనేది ప్రజల్లో ఉందని విమర్శలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈ క్రమంలో కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న పరిస్థితి నెలకొందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ క్రమంలో పార్టీ ప్రతిష్టను కాపాడుకోవాలంటే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపి సీట్లు గగెలవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా అధినేత కేసీఆర్ ప్రచార సరళిని రూపొందించనున్నారు. ఇప్పటికే జరిపిన బహిరంగ సభలకు విపరీతమైన ప్రజా స్పందన వెల్లువెత్తుతున్న నేపథ్యంలో.. తెలంగాణ ప్రజలకు మరింత చేరుకావాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారు. కాంగ్రెస్ తెచ్చిన కరువుకు అల్లాడుతున్న రాష్ట్ర రైతాంగం వద్దకు వెల్లి వారి కష్ట సుఖాలను తెలుసుకోవ డానికి, వారికి భరోసానివ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏప్రిల్ 18వ తేదీ గురువారం జరగనున్న ఈ సమావేశంలో అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ పై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు.

## రామరాజ్యం సుభిక్షంగా సాగింది

మొదటిపేజీ తరువాయి..

కోరుకోవడం రామాయణ ఘనత మాత్రమేనని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అభిప్రాయపడ్డారు. రామాయణంలో రాముడి గుణగణాలు ఆదినుంచి చివరదాకా మనకు కనిపిస్తూనే ఉంటాయి. వనవాసానికి వెళ్లిన అన్న రామచంద్రుడిని వెతుక్కుంటూ భరతుడు వచ్చినప్పుడు ఆ అన్నకు, తమ్ముడికి నడుమ జరిగిన కుశల ప్రశ్నలలోనే శ్రీరాముడి ఆదర్శ గుణగణాలన్నీ కనిపిస్తాయి. ఒక వ్యక్తి బిడ్డగా తల్లిదండ్రులకు, శిష్యుడిగా గురువుకు, పాలకుడిగా ప్రజలకు లేదా ఉద్యోగస్థుడిగా ఉన్నతాధికారులకు ఎలా సేవలు చేయాలి, తన కర్తవ్యాలను ఎలా నిర్వర్తించాలి అనే విషయాలన్నీ ఈ సంభాషణలో కనిపిస్తాయని స్వామివారు అన్నారు. బిడ్డ తండ్రికి చక్కగా సేవలు చేయాలి. ఆ బిడ్డే రాజైతే అధిక శాస్త్రపరిజ్ఞానం కలిగిన వారు చెప్పిన కర్తవ్యబోధలను ఆచరిస్తుండాలి. శాస్త్రవిధి తెలిసిన పురోహితుడితో ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ యజ్ఞయాగాలు, హోమాలు చేయాలో అక్కడ వాటన్నిటినీ చేయిస్తుండాలి. దేవతలను, తల్లిదండ్రులను, గురువులను, వృద్ధులను, పండితులను, వైద్యులను గౌరవిస్తుండాలి. కేవలం తానొక్కడే ఆలోచించడం కానీ, లేదా తన ఆలోచనను బహిరంగంగా చిన్నాపెద్దా అందరిముందు ఉంచటం కానీ చేయకూడదు. ఎందుకంటే కేవలం ఒక్కడే ఆలోచించి నిర్ణయం తీసుకొన్నా ఆ నిర్ణయం సరిగా ఉండకపోవచ్చు. కనిపించిన వారందరితోనూ తన మనసులోని మాటను చెప్పి అందరితోనూ ఆలోచన చేసినా ఆ విషయాలు అందరికీ తెలిసిపోయి రహస్యం అని లేకుండా పోయే ప్రమాదం వస్తుంది. అందుకే ప్రతి వ్యక్తీ తెలివైన ఆంతరంగికులు కొద్దిమందితో మాత్రమే మంత్రాలోచన చేసి నిర్ణయాలు తీసుకొంటుండాలి. సకాలంలో చేసిన ప్రయత్నం కొద్దిపాటి శ్రమతోనే ఫలిస్తుంది. అందుకే నిర్ణయాలు చురుగ్గా తీసుకొంటుండాలి. ఉపాయం చేతకానీ, ఊహ చేతకానీ మంత్రులు చేసే ఆలోచనలు శత్రువులదాకా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తనకెంతటి అభిమానులైనా సరే మూర్ఖులను విడిచిపెట్టడమే మేలు. సమర్థులైన సేవకులను ఉత్తమమైన పనులకోసం, సామాన్యమైన సామర్థ్యం ఉన్నవారిని సామాన్యమైన పనులకోసం, అతితక్కువ సామర్థ్యం ఉన్నవారిని చిన్నచిన్న పనులకోసం ఉపయోగిస్తుండాలి. పాలకుడన్నవాడు సైన్యానికి తగినంత ఆహారాన్ని, ఎంత ఇవ్వాలో అంత జీతాన్ని ఎప్పటికప్పుడు ఇస్తుండాలి. జీతంకానీ, ఆహారంకానీ తగిన సమయంలో అందకపోతే సేవకులు పాలకుడి మీద కోపించి ఎదురుతిరుగుతారు. ఇక దాంతో ఎన్నెన్నో అనర్థాలు ముంచుకొస్తాయి. పాలకుడనేవాడు శత్రువుల విషయంలో తెలివిగా ప్రవర్తిస్తుండాలి. స్వదేశీయుడు, సమర్థుడు, కచ్చితంగా నిజం చెప్పేవాడు, సమయస్ఫూర్తి కలిగినవాడు అయిన పండితుడిని మాత్రమే దూతగా పెట్టుకోవాలి. శత్రువుల కదలికల విషయంలో ఎంతో మెలకువగా ఉండాలి. వ్యవసాయదారులు, గోసంరక్షణతో జీవితాన్ని గడిపేవారికి ఎప్పటికప్పుడు తగిన వసతులను కల్పిస్తూ రక్షణ ఇవ్వాలి. పాలకుడనేవాడు ధర్మమార్గంలో వెళుతూ ధర్మంగా ప్రజలను రక్షించాలి. అప్పుడే ప్రజలంతా ప్రభువుకు అనుకూలంగా ఉంటారు. ఇలాంటి పనులన్నీ భరతుడు చేస్తున్నాడా? లేదా? అని రాముడు కుశలప్రశ్నల నడుమ అడిగాడు. అంటే అలా ధర్మబద్ధంగా నడుచుకొనే పాలకుడు ప్రజల మెప్పు పొందితీరుతాడని అవగతమవుతుంది. ఇన్ని ధర్మవిశేషాలు, ఆదర్శ గుణాలు ఉన్నాయి కనుకనే రామచంద్రుడిని ఈనాటికీ అంతా ఆదర్శ ధర్మమూర్తి అని అంటున్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు చురుకుగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందుబాటులో లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు ప్రారంభమైన కొద్దిరోజులకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడుతోంది. ప్రతీఏటా పంటలను నిల్వ చేసేందుకు అవసరమయ్యే గిడ్డంగుల సౌకర్యం కొరతగా మారుతోంది. పంటల నిల్వ సామర్థ్యానికి అనుగుణంగా గిడ్డంగులు అందు బాటులో లేకపోతుండడం ఇక్కట్లకు కారణమవుతోందంటున్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులు అందుకు సన్నద్ధమవుతున్నారు. పూర్తిస్థాయిలో వరికోతలు ప్రారంభం కాకముందే సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నేత

- కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నేత బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి
- 200 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరిక
- కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

యాచారం, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు సమన్వయంతో చంద్రశేఖర్ రెడ్డి తన అనుచరులైన 200 మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చంద్రశేఖర్ రెడ్డిని, అతని అనుచరులను ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తూ పథకాలను అమలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ప్రజలంతా సమయమనం పాటించాలని క్రమంగా పథకాలన్నింటినీ అమలు చేస్తుందన్నారు సంక్షేమ పథకాల లబ్దిపట్ల కొందరు వ్యక్తులు అపోహలు సృష్టిస్తున్నారని వాటిని నమ్మవద్దన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తుందని గుర్తు చేశారు. కార్యకర్తలు, నాయకులు అంతా సమిష్టిగా పార్టీని బలోపేతం చేస్తూనే ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిలకంటి చంద్రశేఖర్ రెడ్డితోపాటు కొంగల్ల జోగిరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మల్లారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్, బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు కొంగరి లింగం, వర్త్యవత్ దేశ్య, గౌర్ కొమ్రయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెర్రె శ్రీశైలం భాష, షాహిద్, సాజిద్, తెలగమల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంను కలిసిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం రోజు హైదరాబాద్ లోని అయన నివాసంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరగనున్న లోక్ సభ ఎన్నికలు ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడంతో లోక్ సభ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా అందరూ ఎమ్మెల్యేలు కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించినట్లు తెలిసింది. ఏది ఏమైనా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సాహసాన్ని చూసి అందరూ పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. స్వయంగా ముఖ్యమంత్రిని కలవడంతో పాటు తాండూరు అభివృద్ధి పై ఎన్నో ఆశలు పెట్టుకున్న మనోహర్ రెడ్డి నిధుల వరద కురిపిస్తారని అందరూ అనుకుంటున్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు కొత్త కుర్మ సత్తయ్య పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన బాధ్యత సెక్టోరల్ అధికారులదే

- అన్ని కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలపై నిఘా

- ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు



తాండూర్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :- వచ్చే నెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల బాధ్యతలను తీసుకున్న సెక్టోరల్ అధికారులకు రెండు రోజుల పాటు ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, తాండూరు ఆర్డీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 56 తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని తాండూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులకు (26మంది రిజర్వుడ్ ) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు . మే 13న నిర్వహించబోయే పార్లమెంటు ఎన్నికలు నిర్వహించుటకు తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించబడిన 26 మంది సెక్టోరల్ అధికారులందరూ కూడ తమ తమ పోలింగ్ స్టేషన్లలో కావలసిన పోలింగ్ సిబ్బంది అవసరమగు మౌలిక సదుపాయాలు ర్యాంపు, త్రాగునీరు , కరెంటు సదుపాయం , ఓటర్లకు అనుకులాంగ నీడ కోసం టెంటు, త్రాగునీరు కల్పించి ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించెందుకు పనిచేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు.. పోలింగ్ స్టేషన్లో ఏవైనా సౌకర్యాలు లేకుంటే, వెంటనే తెలియజేయాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి డైరీ, ఫారం 17-సి, మాక్ పోలింగ్ పై తగు జాగ్రత్తలు నిర్వహించుటకు పలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు తారా సింగ్, కిషన్, వెంకటేష్, మునిరుద్దీన్, ఎన్నికల ఉప తహసిల్దార్ లలిత , మాస్టర్ ట్రైనర్స్ బస్వరాజ్, మృత్యుంజయ స్వామి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు .

# రక్తదానం చేసిన పలువురు నాయకులు



పరిగి, ఏప్రిల్ 16 : (ప్రజా జ్యోతి) పరిగి పోలీస్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో పరిగి పట్టణం ఏబిఎస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రక్తదాన శిబిరము విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరము లో పోలీస్ సిబ్బంది తో పాటు ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు రక్తదానం చేసి తమ ఔన్నత్యం చాటుకున్నారు. రక్తదానం చేసిన వారికి పరిగి డియస్పి కరుణాసాగర్ రెడ్డి అభినందించారు. ఈ శిబిరంలో అందురు ముందుకు వచ్చి రక్తదానం చేయడం గొప్ప విషయం అని, మనము చేసే రక్తదానం ఎందరికో ప్రాణదానం అవుతుందని తెలుపుతూ, ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, పరిగి మున్సిపల్ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, ఎదిరే కృష్ణ, జాక్ రవికుమార్, రవి కిరణ్, టి. వెంకటేష్, మౌలానా, మునీర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరిగి పోలీస్ సిబ్బంది, స్థానికి ప్రజాప్రతినిధులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెక్టోరల్ అధికారులతో సమీక్ష
# సమావేశం నిర్వహించిన అడిషనల్ కలెక్టర్



కొడంగల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్ కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏఆర్ఓ, అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ సెక్టోరల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ లింగా నాయక్ సెక్టోరల్ అధికారులతో మాట్లాడుతూ వచ్చేనెల 13న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా పోలింగ్ స్టేషన్‌లలో కనీస సౌకర్యాల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు, ఫ్లయింగ్ స్క్వార్డ్ సమావేశం మరియు వాహన తనిఖీలు మరియు నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఉచిత పంపిణీల ప్రివేన్షన్‌పై స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తాహాసిల్దార్ బి. విజయకుమార్ తోబాటు సెక్టోరల్ అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- షార్ట్ సర్క్యూట్స్, గ్యాస్ లీకేజీ ప్రమాదాలను నిర్లక్ష్యం చేయండిలా

- ప్రజలకు అవగాహన కల్పించిన అగ్నిమాపక దళం



తాండూర్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :- ప్రస్తుతం వేసవికాలం కావడం అందులో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉండటంతో తాండూరు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వారం పాటు సాగె అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని తాండూరు పట్టణ శివారులోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కాలనీవాసులతో పాటు ముఖ్యంగా మహిళలకు అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అగ్నిమాపక కేంద్రం ఇన్చార్జి నాగర్జున ప్రత్యేకంగా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్లలో వంట గ్యాస్ సిలిండర్ లీకేజీ సమయంలో మంటలు అంటుకున్నప్పుడు ఏమాత్రం భయపడకుండా తడిగుడ్డతో మంటలు ఆర్పడం ఎలాగో చూయించారు. అలాగే షార్ట్ సర్క్యూట్ తో విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా అగ్నిమాపక శాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో సిబ్బంది ఏ గోపాల్, రఘుపతి రెడ్డి, నర్సింలు, శ్రీనాథ్ పలువురు సిబ్బంది ఉన్నారు.

# మిల్లెట్ రెస్టారెంట్ ప్రారంభించిన నటి రకూల్ ప్రీత్ సింగ్



హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) : చిరుధాన్యాల ఆధారిత 'ఆరంభం-స్టార్ట్స్ విత్ మిల్లెట్'ను క్యూర్ ఫుడ్స్ తో కలసి నగరంలో మంగళవారం నటి రకుల్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ఫిట్ నెస్ కు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే రకుల్ ప్రీత్, 'ఆరంభం' కోసం బ్రాండ్ అంబాసిడర్ గా కూడా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. ఆమె మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం క్లౌడ్ కిచెన్ ఆపరేటర్ క్యూర్ ఫుడ్స్ తో ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహిస్తుందన్నారు. తన నటన జీవితం ప్రారంభించిన హైదరాబాద్లోనే మొదటి సారిగా రెస్టారెంట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. క్యూర్ ఫుడ్స్ వ్యవస్థాపకుడు అంకిత్ నాగోరి మాట్లాడుతూ త్వరలోనే బెంగళూరు, చెన్నైలో మరో రెండు రెస్టారెంట్లతో పాటు ఈ సంవత్సరం మరో పది క్లౌడ్ కిచెన్లు కూడా ప్రారంభిస్తామని చెప్పారు.

# కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న చటారి దశరథ్



చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేవెళ్ల మండలం కౌకుంట్లా గ్రామానికి చెందిన చటారి దశరథ్ తన పుట్టిన రోజు సందర్భంగా కేసీఆర్ ను వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సిఎం కేసీఆర్ శాలువా కప్పి భుజం తట్టి దశరథ్ ను ఆశీర్వదించారు.

# కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ మాజీ సర్పంచులు

– చేవెళ్లలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

– గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచులు



**చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో టిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకీ షాక్ ల మీద షాక్ లు తగులుతూనే ఉన్నాయి. టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సోమవారం టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు దామరగిద్ద వెంకటేష్ గుప్తా సింగప్ప గూడ అలీ ఊరెళ్ళా జాంగిర్ బిఆర్ఎస్ పార్టీని వీడి చేవెళ్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గడ్డం రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగ ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... చెవిలగడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండల పరిధిలోని కోమరబండ గ్రామంలో
### శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి జాతరలో ముఖ్యఅతిథిగా పాల్గొని
## ప్రత్యేక పూజలు చేసిన చేవెళ్ళ అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ పామేనా భీమ్ భరత్





**షాబాద్ ప్రజా జ్యోతి (16.04.2024)** ప్రపంచ ప్రఖ్యాత రామేశ్వర స్వామివారి జాతర లో పాల్గొనడం తన పూర్వ జన్మ సుకృతం అని భీమ్ భరత్ తెలిపారుఇంతటి ప్రతిష్ట కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి తాము శాయశక్తుల అంకితభావంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తన మీద ప్రేమ చూపించిన ఆలయ నిర్వాహకులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శులు సురేందర్ రెడ్డి,చేవెళ్ళ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడుపల్లీ పెంట రెడ్డి , బొబ్బిలిగామా ఎంపీటీసీ మల్లేష్ కొమరబండ గ్రామ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు చిన్నయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాబాద్ రవీందర్ వెంకటయ్య, కుమ్మరి చెన్నయ్య , తోట రామచందర్ వెంకట్ రెడ్డి వేణుగోపాల్ , మండల సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో అన్న దాన కార్యక్రమం.లో పాల్గొని విజయవంతం చేశారు.

### సంక్షేమ సంఘాలు మరియు కుల సంఘాల
### ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి
## పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి )** 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ లో గల టిఎన్ఆర్ గార్డెన్స్ లో మరియు 131 కుత్బుల్లాపూర్ డివిజన్,129 సూరారం డివిజన్,130 సుభాష్ నగర్ డివిజన్ లలో సంక్షేమ సంఘాలు మరియు కుల సంఘాల ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విచ్చేసినారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్గా పది సంవత్సరాలు మీకు సేవలు అందించిన అనుభవం ఉందన్నారు. నేను మీకు అందుబాటులో ఉంటూ మీయొక్క సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నేను లోకల్ కాదు అని ప్రతిపక్ష పార్టీల వారు అంటున్నారు అసలు వారు నాన్ లోకల్ ఒకరేమో కరీంనగర్ నుంచి మరొకరేమో వరంగల్ నుంచి వచ్చినవారు. తనను గెలిపిస్తే అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందిస్తానన్నారు, నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్, మాజీ శాససభ్యులు మైనంపల్లి హనుమంతరావు.మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కోఆర్డినేటర్ శోభారాణి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, టి పి సి సి కార్యదర్శులు జోష్ణ శివారెడ్డి, భూపతిరెడ్డి, పునారెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్, లక్ష్మి, 132 జీడిమెట్ల డివిజన్ మహిళాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగలక్ష్మి, 132 జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేకు శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఆవిర జేమ్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరిగే బాలప్ప, సంతోష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు యం.డి. రషీద్, గార శ్రీనివాస్, బిజిలి కృష్ణ, నక్క ప్రకాష్, లక్ష్మి, సుజాత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు వికలాంగులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

– డిడబ్ల్యుఓ పద్మజ రమణ, ఆర్డీవో సాయిరాం





**చేవెళ్ల ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** వయోవృద్ధులు వికలాంగులు ఓటు హక్కును వినియోగించుకోవాలని డిడబ్ల్యుఓ పద్మజ రమణ, ఆర్డీవో సాయిరాం అన్నారు.సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు కేంద్రంలో ఓట్ పర్ షూర్ కార్యక్రమాన్ని ఐసిడిఏస్ సిడిపిఓ శోభారాణి ఆధ్వర్యంలో డిడబ్ల్యుఓ పద్మజా రమణ చేవెళ్ల ఆర్డీవో సాయిరాం సమక్షంలో భారత ఎన్నికల కమిషన్ ఓటరు భాగస్వామ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డిడబ్ల్యుఓ పద్మజా రమణ మాట్లాడుతూ...ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలన్నారు. వికలాంగులకు విల్ చైర్స్ ఏర్పాట్లు చేయాలని ఇళ్లల్లో వయోవృద్ధులు ఉంటే ఇంటి వద్దనే ఓటు వేసేందుకు పారం 12 డి కు దరఖాస్తు చేసుకున్న వారు వినియోగించుకోవాలన్నారు.ఆర్డీవో సాయిరాం మాట్లాడుతూ... ఓటు ప్రాధాన్యత తెలియజేస్తూ ఓటు హక్కు పొందిన ప్రతి పౌరులు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య, ఆర్ ఐ రాజేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఐకెపి ఎపిఎంలో సీనియర్ సిటిజన్స్ పిడబ్ల్యుడి ఓటర్స్ ఏడబ్ల్యూటి ఎస్ లు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యను పరిష్కరించాలి

– మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్

– అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం

**యాచారం, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** వేసవి దృష్ట్యా గ్రామాల్లోని ప్రజలు మంచినీటి కొరతను అధిగమించేలా ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి ఎస్ సంజయ్ కుమార్ అన్నారు. రానున్న వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి తహసిల్దార్ అయ్యప్పలతో కలసి అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలు తలెత్తినట్లయితే వాటిని వెంటనే సరి చేయాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా తక్కువగా ఉన్నచోట గ్రామపంచాయతీలో గల మోటార్ల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన యెడల ఇందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సమస్యను వారి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రాబోయే రెండున్నర నెలల పాటు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలతో అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి ఉమారాణి, నీటి సరఫరా డివిజనల్ అధికారులు రాజు, ప్రియాంక, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



### మంత్రి దామోదరను
## ఆహ్వానించిన వీర హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు

– సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని వినతి



**అందోల్, (ప్రజాజ్యోతి):** వీర హనుమాన్ మందిర కమిటీ సభ్యులు మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహను కలిశారు. ఈ సందర్భంగా వారు వీర హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలనవ లసిందిగా మంత్రిని కోరడం జరిగిందని, అందుకు మంత్రి సానుకూలంగా స్పదించారని వీర హనుమాన్ కమిటీ సభ్యులు తెలిపారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో పులగం శ్రీనివాస్, పురం రాఘవేందర్, దత్తు పంతులు, గాజుల రవి, కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు(నాని) తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

– కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

– కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్ర గోపాల్ యాదవ్



**చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు గడ్డం రంజిత్ రెడ్డి సూచించారు. సోమవారం చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ బీమ్ భరత్ ఆధ్వర్యంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్లలో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. గోపాల్ యాదవ్ మాట్లాడుతూ.. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అడ్డా అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జన సంద్రమైన ప్రజా ఆశీర్వాద సభ

– ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చాలి

– మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

**అల్లాదుర్గం ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చాలని అమలు అయ్యేదాకా టిఆర్ఎస్ పార్టీ ఊరుకోదని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మంగళవారం సుల్తాన్పూర్ లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏదో చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఎన్నికలు వస్తే చాలు కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించే హామీలు ఇస్తూ మోసం చేస్తుందని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ నమ్మరాదన్నారు. డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ, రైతులకు బోనస్, గృహలక్ష్మి, వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి మాటలు ప్రజలు ఎవరు నమ్మరని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని డిపాజిట్ రాకుండా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆరు గ్యారెంటీలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మోసం చేసిందని ప్రతి హామీలు నిలబెట్టుకోకపోతే ప్రజాక్షేత్రంలో వారిని నిలదీస్తామని, టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రజలు గుర్తిస్తున్నారని టిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు, బిజెపి మతతత్వ రాజకీయాలు చేస్తుందని తెలంగాణకు ఆ పార్టీ చేసింది ఏమీ లేదని ప్రజలు గుర్తించాలన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీష్ రావు, అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, రాష్ట్ర నాయకులు బిక్షపతి, జైపాల్ రెడ్డి, తదితరులున్నారు,అల్లాదుర్గం మండలం టిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ సభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలు మోసపోతారని హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ నమ్మరాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి తదితరులున్నారు.








## యూపీఎస్సీ సివిల్
# సర్వీస్‌లో పొన్నకల్ యువతకి మూడవ ర్యాంక్

**దేవరకద్ర, ఏప్రిల్ (16 ప్రజాజ్యోతి)** యూపీఎస్సీ సివిల్ సర్వీస్ లో అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన దోనూరు అనన్య రెడ్డి మూడవ ర్యాంకు సాధించింది. ఆంత్రోపాలజీలో కోచింగ్ తీసుకుని ప్రతిరోజు 12 గంటలు శ్రమించి కష్టపడి చదివి ర్యాంకు సాధించినట్లు గ్రామస్తులు తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే తలంపుతో చిన్న వయ-సునుండే కష్టపడి సివిల్స్ సాధించాలని పట్టుదలతో చదివి గ్రామానికి పేరు తెచ్చినందుకు పొన్నకల్ గ్రామానికి చెందిన ఎంపీపీ నాగార్జున రెడ్డి, నాయకులు విజయకుమార్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య అభినందించారు.



# మీరే పోటీ చేస్తున్నట్లు కష్టపడాలి

– హన్వడ కార్యకర్తల సమావేశంలో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి

– ఒకటి రెండు రోజుల్లో గొర్ల పైసలు ఇప్పిస్తాం మాదే బాధ్యత



**మహబూబ్ నగర్ ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఎంపీ అభ్యర్థి భరిలో నేను కాదు పార్టీ కార్యకర్తలే నిలబడ్డ విధంగా తన గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. మంగళ వారం ఓ ఫంక్షన్ హల్ లో హన్వడ మండల నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి తో కలిసి వంశీ పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందన్నారు. బిజెపి పార్టీకి పాలమూరులో క్యాడర్ లేదనీ అలాంటప్పుడు ఆ పార్టీ అభ్యర్థి ఎలా గెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామన్నారు రేవంత్ రెడ్డి ఈనెల 19న తన నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ – అక్కడ బిజెపి అంటూ ప్రాపగండ సృష్టిస్తున్న జర్నలిస్టులుపాలమూరులో జర్నలిస్టులు రాష్ట్రంలో కాంగ్రెస్ దేశంలో బిజెపి అంటూ ప్రాపగండా సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. రాజకీయాలకు విలేకరులు దూరంగా ఉండాలని విలేకరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న వంశీచంద్ రెడ్డిని గెలిపించి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన కొద్ది కాలంలోనే 5000 కోట్ల రూపాయల ప్రాజెక్టు పనులను మహబూబ్ నగర్ జిల్లాకు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇన్ని చేస్తున్న రేవంత్ రెడ్డి కి రిటర్న్ గిఫ్ట్ గా వంశీని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే యెన్నం వ్యాఖ్యలపై సెటైర్స్ వేస్తున్న విలేకరులు కొందరు జర్నలిస్టులు బాహాటంగానే ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై సెటైర్లు వేస్తున్నారు. ఎస్వీఎస్ దేవుని గుట్ట సర్వే నెంబర్ 25 లో జ్యాప్యం జరుగుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కాని సమస్యలను యెన్నం దృష్టికి తీసుకు వెళ్తే నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై విలేకరులు పెదవివిరుస్తున్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా స్థానిక విలేకరులకే స్పందించకుండా, సమస్యలు వినని ఎమ్మెల్యే తీరు విస్మయం కలిగిస్తోంది.

# 18 నుండి నామినేషన్లు స్వీకరణ




**మహబూబ్ నగర్, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఈ నెల 18 నుండి లోక్ సభ ఎన్నికల నామినేషన్లను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. మంగళవారం సమీకృతజిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం ఏర్పాటుచేసి, నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో కలెక్టర్ ఛాంబర్ లో రిటర్నింగ్ అధికారినామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటీ ద్వారా ఎలక్ట్రానిక్ మీడియా లో,కేబుల్ ఛానళ్లలో,సోషల్ మీడియా లో రాజకీయ ప్రకటనల జారీకి ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఎం.సి.ఎం. సి దృవీకరణ తర్వాత నే ప్రకటనలు జారీ చేయాలని అన్నారు. కరపత్రాలు, పోస్టర్ ల ముద్రణ లో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలు పాటించాలని, ప్రచురణకర్త, ప్రింటర్ పేరు ప్రచురించాలని అన్నారు. సాక్ష్యం ఆప్ పై అవగాహన కలిగించాలని అన్నారు. సి.విజిల్ ఆప్ లో డబ్బు, మద్యం, ఉచిత వస్తువుల పంపిణీ పై పౌరులుపిర్యాదు చేయ వచ్చని, పిర్యాదు చేసిన వారి పేరు గోప్యం గా ఉంచడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డి.అర్.ఓ కె .వి.వి.రవి కుమార్,బి.జె.పి నుండిఏ. అంజయ్య, పి.రాజేంద్ర రెడ్డి, వి.పి. ఐ.(ఎం),నుండి బాల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్‌లో ప్రశాంతంగా ముగిసిన సర్వ సభ్య సమావేశం





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్16:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిషత్ లో సర్వ సభ్య సమావేశం సాదా సీదగా కొనసాగింది.కొడంగల్ నియోజక వర్గంలోని మద్దూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ విజయ లక్ష్మి అధ్యక్షతన పలు శాఖల అంశాలపై చర్చించటం జరిగింది.మహాత్మ గాంధీ ఉపాది హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఎండ వేడిమికి వడదెబ్బ తగలకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పలు గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.మండలములోని పలు గ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల జడ్పిటిసి రఘుపతి రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షుడు నరసింహులు, వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి,తహసిల్దార్ మహేష్ గౌడ్,అనిల్ కుమార్, ఎంపీడీవో జయరాములు, పలు శాఖల అధికారులతో పాటు ఎంపిటీసీలు ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు: కృష్ణ ఎంఎ ఎస్సై నవీద్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో (ఐటిబిపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని ఎస్సై ఎంఎ నవీద్ తెలిపారు. మంగళవారం సాయంత్రం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోనికృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన చేగుంట, ఐనాపూర్ గ్రామలలో పోలీసులు,కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఎంఎ నవీద్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మరియు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు

– 86400/– రూపాయలు సీజ్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మంగళవారం మధ్యాహ్నం కర్ణాటక నుండి ఉట్కూరుకు వస్తున్న కురువ అంజప్ప అనే వ్యక్తి వాహనంలో 86,400/–రూపాయలు పట్టుకోవడం జరిగింది అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని గ్రివియన్ కమిటీకి పంపించడం జరిగిందని కృష్ణ ఎస్సై ఎంఎ నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రివియన్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# మఖ్తల్‌లో బిజెపికి మరో భారీ షాక్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మఖ్తల్ నియోజకవర్గ బిజెపికి వరస భారీ షాకులు తగులుతున్నాయి. ఈనెల 12న మఖ్తల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ మాదిరెడ్డి జలంధర్ రెడ్డి పార్టీకి,పార్టీ పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారుడు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి,పాలమూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.



ఇది జరిగి ఐదు రోజులు గడవక ముందే మఖ్తల్ మండలం అనుగొండ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గడ్డం రమేష్ కమలానికి గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మఖ్తల్ మండలం అనుగొండ గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం రమేష్ గత స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున పోటీచేసి ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై 100 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి 350 ఓట్లు రాగా బిజెపి తరఫున పోటీ చేసిన గడ్డం రమేష్ కు 453 ఓట్లు పోలయ్యాయి. తాను గెలిచి సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తమ గ్రామానికి రావలసిన పునరావస నష్టపరిహారం రాలేదని గ్రామాభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన తెలిపారు.

# మఖ్తల్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృత పర్యటన

– ఉపాధి హామీ పనికి వచ్చిన వారి పేర్లను మస్టర్లలో నమోదు చేయాలి

– వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిని తనిఖీ

– ఆస్పత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండాలని









**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లాలోని మఖ్తల్ మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమాతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముందుగా మఖ్తల్ మండలంలోని చిట్యాల గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనికి వచ్చిన వారి పేర్లను మస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. మొత్తం 179 మంది ఉపాధి పనికి వచ్చిన్నట్లు అక్కడి సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ పారేవుల వద్ద గల ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. ప్రస్తుత వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇంటెక్ వెల్ వద్ద అదనంగా ఏమైనా మోటార్లు బిగించాల్సిన అవసరం ఉందా అని మిషన్ భగీరథ అధికారులను అడిగారు. స్పందించిన మిషన్ భగీరథ అధికారులు ఇంటెక్ వెల్ వద్ద ఒక మోటారు పని చేస్తుందని మరో మోటారు బిగుస్తున్నమని,అదనంగా ఇంకో మోటారు అమర్చుతామని కలెక్టరుకు తెలిపారు. అయితే కలెక్టర్ నేరుగా నది అంచుకు వెళ్లి అక్కడ ఉన్న మోటారును నీటి పంపింగ్ తీరును పరిశీలించారు. నదీ నీటి మట్టం తగ్గితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తర్వాత పారేవుల గేట్ వద్ద గల 10 ఏంఎల్ డి ఫిల్టర్ బెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఇంటెక్ వెల్ నుంచి ఫిల్టర్ బెడ్ కి ఎన్ని ఏం ఎల్ డి నీరు పంపింగ్ అవుతుంది? ఎన్ని ఏం ఎల్ డి నీటిని శుద్ధి చేస్తున్నారని కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులని అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్ వద్ద నీటిని శుద్ధి చేసే ప్రక్రియను కలెక్టర్ ,అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రోజుకి ఎన్ని ఏం ఎల్ డి నీరు శుద్ధి జరుగుతుందని స్వయంగా కలెక్టర్ నీటి శుద్ధి చేసే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మఖ్తల్ సమీపంలోని అమ్మ రైస్ మిల్లును తనిఖీ చేసి సిఎంఆర్ డెలివరీని వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చివరగా కలెక్టర్ మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిని తనిఖీ చేసి ఆస్పత్రి వైద్య సిబ్బందితో అరగంట పాటు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ మఖ్తల్ సివిల్ ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. ఆస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని సూచించారు. కొత్తగా వచ్చిన స్టాఫ్ నర్సులలో నెలకు ఐదు మందిని నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి శిక్షణ ఇప్పించాలని జిల్లా ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ ను ఆదేశించారు. అలాగే మఖ్తల్ ఆస్పత్రిలో కొత్తగా చేరిన నర్సులను సిఫ్ట్ ల వారిగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి శిక్షణ ఇప్పించాలన్నారు. మఖ్తల్ సివిల్ ఆస్పత్రిలో ఎంతమంది వైద్యులు ఉన్నారని, ఇంకెంతమంది వైద్యుల అవసరమో చెప్పాలని జిల్లా ఆస్పత్రి సూపరిడెంట్ కు సూచించారు. మఖ్తల్ సివిల్భిహాస్పిటల్ లో రోజుకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ? ప్రైవేట్ ఆస్పత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ,గర్భిణీల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని అక్కడి నర్సులకు కలెక్టర్ సూచించారు. మఖ్తల్ ఆస్పత్రిలో అనస్తేషియాను అందుబాటులో ఉండేందుకు తాను ప్రయత్నిస్తానని కలెక్టర్ తెలిపారు. మఖ్తల్ ఆస్పత్రిలో ఉన్న ఆప్తమాలజిస్ట్ ను డిప్యూటేషన్ పై నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చి ఆర్ బి ఎస్ కే ద్వారా విద్యార్థులకు వైద్య సేవలు అందేలా చూస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ డిడి నమోదును పటిష్టంగా చేయాలని చెప్పారు. ఆస్పత్రిలో ఒక హెడ్ నర్స్ ను నియమించి, ఈడిడి నమోదును ట్రాక్ చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి వైద్య సిబ్బంది విన్నవించిన విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సమస్య ను తీర్చేందుకు అవసరమైన ప్రతిపాదన సిద్ధం చేసి తనకు పంపించాలన్నారు. మఖ్తల్ ఆస్పత్రిలో ఏవైనా మందుల కొరత ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. మఖ్తల్ ఆస్పత్రికి అవసరమైన అనస్థీషియా, ఇతర వైద్యులను నియమించేందుకు ప్రయత్నిస్తానని కలెక్టర్ తెలిపారు.

## ‘ఈటల రాజేందర్’ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం



**మౌలాలి, ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):** దేశ రక్షణ కోసం మరో మారు ప్రధాని నరేంద్ర మోడీని ఆశీర్వ దించి, బీజేపీ మల్కాజిగి రి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజా రిటీతో గెలిపించాలని బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ కోరారు. మంగళవారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో బూత్ నంబర్ 262 లో ఇంటి ఇంటికి వెళ్లి కర పత్రాలను పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఈటల రాజేందర్ ను గెలిపించుకుంటేనే రైల్వే చక్రబంధనంలో చిక్కినమల్కాజిగిరి నియోజక వర్గం ప్రజల సమస్యలు పరిష్కారమై,శరవేగంగాఅభివృద్ధి సాధ్య పడు తుందన్నారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకి ఓటేస్తే శూన్యమని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ‘కమలం’ గుర్తుకు ఓటు వేసి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అధిక మెజారిటీతో గెలి పించుకుని మల్కాజిగిరి అభివృద్ధికి బాటలు వేసు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సుజాత, స్వరూప,వాణి,చంద్రమ్మ, సుమ, దీప్తి, గణేష్, మహే ష్ యాదవ్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నగర్‌లో బీజేపీ ప్రచారం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):** మల్కాజి గిరి పార్లమెంట్ నియోజ కవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కు మార్ కోరారు. మంగళ వారం ఆయన డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్నారు. ఇంటి ఇంటికి వెళ్లి కర పత్రాలను పంపిణీ చేసి ‘కమలం’ గుర్తుకు ఓటు వేసి బీజేపీ ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించా లని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..10 ఏళ్ళ పాలనలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం సాధిం చిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాల ను ప్రతి ఒక్కరూ గుర్తించి బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రామ జన్మ భూమి వివాదాన్ని పరిష్కరించుకొని దేశ ప్రజ ల అందరి ఆకాంక్ష మేరకు రామమందిర నిర్మాణం చేసుకున్నామని తెలిపా రు. మరో మారు నరేంద్ర మోడీని ప్రధానిగా గెలిపిం చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకు లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక్ నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ప్రచారం



**మౌలాలి, ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని కోరుతూ ఆయనకు మద్దతుగా మంగళవారం వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని శివగౌరీ ఎన్ క్లేవ్ బూత్ నెంబర్ 122, 183,184 లలో స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్, ఇంటింటికి వెళ్లి బీజేపీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రా లను పంపిణీ చేశారు. కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించా లని కార్పోరేటర్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పది సంవ త్సరాల పాలనలో దేశ రక్షణ కోసం ధైర్యంగా తీసుకున్న నిర్ణయాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాల వల్ల కేంద్రంలో మళ్ళీ బీజేపీ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మల్కాజిగిరి లో సైతం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజా ర్టీతో గెలిపించుకుని మోదీ కి బహుమానంగా ఇస్తా మని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ గెలుపు ఖాయం

### – జీడీ బాలచందర్ గౌడ్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):** మల్కాజి గిరి పార్లమెంట్ నియోజ కవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని ఆ పార్టీ మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా కో–కోశాధికారి జీడీ. బాలచందర్ గౌడ్ అన్నా రు. మంగళవారం ఆయన, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ బిజెపి నాయకు లతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి కమలం గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేం దర్ అన్నను భారీ మెజారి టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కు ఓటు వేస్తే వృధా అన్నారు. మాయ మాట లతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ లకు బుద్ధి చెప్పే సమ యం ఆసన్నమైందన్నా రు. ప్రపంచ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీని మెచ్చుకుంటున్నారని తెలిపారు. ఇవన్నీ గమ నించి ఈ ఎన్నికల్లో కమ లం గుర్తు కు ఓటు వేసి, బీజేపీని గెలిపించాలని బాలచందర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## 54 టన్నులు అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

### – నలుగురిపై కేసు నమోదు
### – అక్రమంగా బియ్యం తరలిస్తే కఠిన చర్యలు
### – జిల్లా ఎస్పీ బాలస్వామి





**అల్లాదుర్గం ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మే–రకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అల్లాదుర్గం మండలంలో 54 టన్నుల రేషన్ బియ్యం పట్టుకుని సీజ్ చేశారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామ శివారులో సోమవారం టాస్క్ ఫోర్స్ అధికారులు 161 జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించగా ఒక లారీ రెండు డిసిఎం వాహనాలలో బియ్యం బస్తాలను తరలిస్తుండగా వాటిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు ఆ వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ బాలస్వామి ప్రెస్ మీట్ నిర్వహించి పూర్తి వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళితే గడి పెద్దాపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై అక్రమ రేషన్ బియ్యం ను వాహనాలలో తరలిస్తున్నారని పక్క సమాచారం మేరకు టాస్క్ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా ఒక లారీ రెండు డిసిఎంలు లో 540 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు బీదర్ ఆమనగల్ నిజాంపేట్, వరంగల్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, కొందుల్ నుండి రేషన్ బియ్యం వస్తున్నట్లు తెలిసిందని వివరాలను ఎస్పి వెల్లడించారు. 540 క్వింటాళ్ల బియ్యం వాటి విలువ సుమారు 10 లక్షల 80 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల విలువ మొత్తం 23 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ముగ్గురు లారీ డ్రైవర్లు రైస్ మిల్ యజమాని మె–ౠత్తం నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ బాలస్వామి వెల్లడించారు. మిల్లర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే మాకు సమాచారం అందించాలని వారి పేర్లు గోప్యంగా ఉ ంచబడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి డాక్టర్ రాజేష్, సీఐ రేణుక రెడ్డి, ఎస్సై ప్రవీణ్ రెడ్డి, టాస్క్ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాల పండుగ



**అల్లాదుర్గం ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామంలో వెలసిన భక్తుల కొంగుబంగారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా మంగళవారం బోనాల పండుగ భక్తులు ఘనంగా నిర్వహించారు. రాంపూర్ గ్రామం నుండి వందల సంఖ్యలో మహిళలు బోనాలు ఎత్తుకొని బాజా భజంత్రీల నృత్యాలతో దేవాలయానికి చేరుకొని ఐదు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకలు తిలకించడానికి వందలాదిమంది భక్తులు తరలివచ్చారు.

**పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న త్రిష దామోదర్ మణికంఠ**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రులు దామోదర్ రాజనర్సింహ తనయురాలు త్రిష దామోదర్ మణికంఠ దంపతులు శ్రీ పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, అభిలాష్ రెడ్డి, మహేష్, రఘురాం రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్, తదితరులున్నారు.

# మురుగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు



**ఝరాసంగం, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రంలో మురుగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. నూతనంగా ఏర్పడిన కాలనీ నుండి ఎంపీడీవో కార్యాలయం మీదుగా, నూతనంగా నిర్మించిన డి సి సి బి బ్యాంక్ దగ్గర మురుగు నీరు నిండి ముందుకు సాగకపోవడంతో కంపు కొడుతూ దుర్వాసన వెదజల్లుతోంది. బ్యాంకుకు వచ్చే ప్రజలు రోడ్డు మార్గాన వెళ్లే వారికి దుర్వాసనతో తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల దగ్గరలో ఉన్న చెక్ డ్యామ్ మురుగు నీరు, చెత్త చెదారం నిండి దుర్వాసన వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీటి కాలువల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ చూపే విధంగా చర్యలు తీసుకుని మురుగు నీరు ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన హెచ్ఎంగ్రామస్తులు

– మోడీతోనే అభివృద్ధి సాధ్యం


– ఆదరించండి అభివృద్ధి చేస్తా బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్




**జహీరాబాద్, ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )** పార్లమెంట్ నియోజకవర్గ టేక్మాల్ మండలం హెచ్.ఎం. పల్లి 71 వ బూత్ కు చెందిన పలువురు ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో బిజెపి లో చేరారు. బీబీ పాటిల్ వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దేశంలో మోడీ మూడవ సారి ప్రధాని అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బార్డర్ ప్రాంతం అయిన జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంను గత పదేళ్లుగా అభివృద్ధి చేశానని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆదరిస్తే ఈ నియోజకవర్గంను ఇంకా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల మోడీ విడుదల చేసిన సంకల్ప పత్రం ప్రజా సంక్షేమం కోసం మాత్రమేనని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి జాతీయ రహ దారులు, రైల్వే లైన్ ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. బిజెపి మోడీ తోనే దేశం అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధి రాములు, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్డి నాయక్ ఉపాధ్యక్షులు వడ్డె రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, యువ మోర్చా అధ్యక్షులు పవన్, గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి, టేక్మాల్ పట్టణ అధ్యక్షుడు దొడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా గుడి మెట్ మహాదేవ్ స్వామి

**జహీరాబాద్,. ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి న్యూస్ )** జహీరాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జహీరాబాద్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా మహాదేవ స్వామి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... ఎలారెడ్డి నియోజక వర్గం గాంధారి మండల్ గుడిమేటు గ్రామంలోని పోటీ మహాదేవి మఠం ఆధ్వర్యంలో మహాదేవ స్వామి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్రియాశీల రాజకీయాలకు రానున్నట్లు తెలిపారు. నేటి యువత చెడు వ్యసనాలకు లోనై నేరాలు పెరిగి పోతున్నాయి అన్నారు. తను ముఖ్యంగా విద్యా, వైద్యం, అభివృద్ధికి, నిషేధితం మత్తు పదార్థాలు పూర్తి నిషేధానికి కృషి చేస్తానన్నారు. ఎంపీగా పోటీచేసిన తనను ప్రజల ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలరావు పాటిల్, స్వామి, శివకుమార్, మాధవ్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# నీలం మధు గెలుపే లక్ష్యం

– మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి మోసం చేసినందుకే పార్టీ మారం

– ఏఎంసి డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి



**కొల్చారం ప్రజాజ్యోతి :** మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డికి మెదక్ ఎంపీ టికెట్ ఇస్తానని టిఆర్ఎస్ పార్టీ మోసం చేసినందుకే పార్టీ మారినట్లు మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. హైదరాబాదులో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపుకు కృషి చేస్తామన్నారు . మండల వ్యాప్తంగా తనతో పాటు ప్రజా ప్రతినిధులు మండల పరిషత్ వైస్ చైర్మన్ అల్లు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి,కొల్చారం ఎంపిటిసి ఆరుణ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ ( గజినీ ) తదితరులు పార్టీలో చేరినట్టు పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి, ముత్యం గారి గోవర్ధన్ లు ఉన్నారు.

# బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు



**నాగల్గిద్ద ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): సంగారెడ్డి** జిల్లా నాగల్గిద్ద మండల పరిధిలోని కరస్గుత్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇస్మాయిల్ సాబ్ మంగళవారం ఎమ్మెల్యే పి. సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఇస్మాయిల్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ కుమార్ శెట్కర్ గారికి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆశయంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. నాగల్గిద్ద మండలంలో అన్ని గ్రామాల్లోనూ దళితుల, మైనార్టీ, ఎస్టీల తరఫున అన్ని వర్గాల ప్రజల తరఫున గ్రామాలల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కర్ కు ఎంపీగా గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కలవడానికి సహకరించిన అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.పండరీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా తనకు పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి, సురేష్ కుమార్ శెట్కర్ కాంగ్రెస్ అభ్యర్థి జహీరాబాద్ పార్లమెంటుకు ఎంపికగా పోటీ చేస్తున్న పీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తల్లిదండ్రులు లేని పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణి



**సిర్గాపూర్ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు వీరన్నకాడి కృష్ణ , కీర్తిశేషులు రాణమ్మల సంతానం నంది, చరణ్ కు, కీర్తిశేషులు మల్లూరి సాయిలు, కీర్తిశేషులు నరసవ్వల సంతానం రజిత, మౌనిక కు ప్రముఖ న్యాయవాది స్వర్గీయ వీరారెడ్డి జ్ఞాపకార్థంతో వారి కుమారులు పణిందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి సౌజన్యంతో రూ 10,000 విలువ గల నిత్యవసర వస్తువుల పంపిణీ చేశారు. దాతలు ఫణిందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డిలకు కడ్పల్ గ్రామం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్.

**భద్రాచల కల్యాణానికి**

**గోటి తలంబ్రాలను అందజేసిన రామకోటి రామరాజు**

# కోటి తలంబ్రాల దీక్ష అద్భుతంగా నిర్వహించారు

– రామకోటి సేవలు అభినందనీయమన్న ఈవో రమాదేవి

**రాయపోల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారు సీతారాముల కళ్యాణం కోసం గోటి తలంబ్రాలను సోమవారం నాడు భద్రాచల దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి, ఏఈవో శ్రావణ్ కుమార్ గార్లకు గోటి తలంబ్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చున్నారు. రామకోటి రామరాజుకు మేము అప్పగించిన 150కిలోల ఓడ్లను రామనామ స్మరణ చేపించి లక్షల మంది భక్తుల నుండి గ్రామ, గ్రామాన తిరిగి సేకరించడం గొప్ప విషయం అన్నారు. 25సంవత్సరాల నుండి ప్రతి వ్యక్తిచే రామకోటి వ్రాయించడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. ఆలయం తరపున వేద ఆశీర్వచనాలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. గోటి తలంబ్రాల ద్వారా భక్తులు సమర్పించిన కానుకల హుండిని ఈవో ఎల్. రమాదేవి గారికి రామకోటి రామరాజు గారు దేవస్తానంలోనే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మాచాపూర్ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం



చిన్నకోడూర్ ,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన విధానం అలవర్చుకోవాలి.. అందుకు రోజు గంట సమయం వ్యాయామం. వాకింగ్ కేటాయించాలని ప్రముఖ వైద్యులు సాగర్, శిరీష, మణి ప్రసన్న, శ్రావ్య లు అన్నారు. మండల పరిధిలోని మాచాపూర్ గ్రామానికి చెందిన గొప్పల బుచ్చిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు తిరుపతిరెడ్డి, సిద్దిపేట లైన్స్ క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట లోహిత్ సాయి హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మేఘ వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని మించిన సంపద లేదన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రత పాటించాలన్నారు. రైతుల సలహాలు, సూచనలు పాటించలన్నారు. జ్వరం లాంటిది వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధి లాగిశెట్టి నరసింహులు, రాజిరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం



చిన్నకోడూర్ ,ఏప్రిల్16( ప్రజా జ్యోతి) మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో మండల పరిధి లోని గంగాపూర్, విఠలాపూర్ లో బూత్ కమిటీ లు ఎన్నిక విఠలాపూర్ గ్రామ అధ్యక్షులు గా బొల్లాబోయిన నాగరాజు, ఉప అధ్యక్షులు బాలేం ల రాజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేలికల వెంకట్ రెడ్డి, కార్యదర్శి, నల్లబోయిన తిరుపతి, బాలవేణి శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా పుచ్చాకాయల శ్రీనివాస్ రెడ్డి, ఉప అధ్యక్షులు గా బ్యాదారబోయిన నరేష్, బూత్ అధ్యక్షులు రాజి రెడ్డి, పుచ్చకాయల మధుసూధన్ రెడ్డి నియమితులయ్యారు.గంగాపూర్ గ్రామ అధ్యక్షులు గా కొండి దామోదర్ రెడ్డి ఉప అధ్యక్షులు గా ఎర్ర వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్ర శంకరయ్య కార్యదర్స్ లు గా పన్యాల శ్రీనివాస్ రెడ్డి, కొండి జగదీష్,జంగిటి పర్శరాములు, ఎర్ర పోచయ్య, ఎర్ర ఉప్పాలియ్య యూత్ అధ్యక్షులు గా ఎర్ర స్వామి ఉప అధ్యక్షులు ఎర్ర శేఖర్ ప్రధాన కార్యదర్శి పన్యాల తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమం లోఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం,సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,నాయకులు పుచ్చాకాయల వెంకట్ రెడ్డి, నారాయన్ రెడ్డి, రాజిరెడ్డి, బొల్లాబోయిన నాగరాజు, రాజిరెడ్డి దామోదర్ రెడ్డి, పన్యాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల కథకులకు బహుమతి ప్రధానం

తొగుట ఏప్రిల్16 (ప్రజాజ్యోతి)బీ సిద్దిపేటకు చెందిన సుగుణ సాహితీ సమితి వారు ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించడం జరిగింది. ఆ పోటీలలో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి 270 కథలు రావడం జరిగింది. ఆ పోటీలలో విజేతలకు సిద్దిపేటలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఆ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న తొగుట మండలం చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి %ా%.అభిలాష్ కు తొగుట మండల విద్యాధికారి సత్తు యాదవరెడ్డి, సుగుణ సాహితీ సమితి కన్వీనర్ బైతి దుర్గం, చందాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిపల్లి సిద్దేశ్వర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది. తమ పాఠశాల విద్యార్థికి కథల పోటీలో మొదటి బహుమతి వచ్చినందుకు సంతోషంగా ఉందని, 2023 సంవత్సరంలో కూడా చందాపూర్ విద్యార్థికే మొదటి బహుమతి వచ్చిందని దీని వెనుక మా పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు అనిశెట్టి సతీష్ కుమార్ కృషి ఎంతో ఉందని అలాగే ప్రతీ అంశంలో చందాపూర్ పాఠశాల జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నందుకు ఆనందంగా ఉందని, అలాగే బహుమతి గెలుచుకున్న విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిపల్లి సిద్దేశ్వర్ అభినందనలు తెలిపారు.

# బీజేపీలో చేరిన ముదిరాజ్ యువకులు



మర్కూక్ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి )సిద్దిపేట జిల్లా మార్కూక్ మండల కేంద్రంలో మంగళవారం గ్రామంలోని ముదిరాజ్ యువకులు మర్కూక్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలోకి చేరడం జరిగింది.వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ యువత బీజేపీ వైపు చూస్తుందని మెదక్ ఎంపీ గా బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం అని అన్నారు వివిధ పార్టీల నుండి బీజేపీలో చేరిన యువకులు కనమైన నవీన్,తూప్రాన్ నవీన్, చిట్టమైన శ్రీకాంత్,ములుగు సాయికుమార్,దండు బాబు ఉ న్నారు.వారితో పాటు బీజేపీ నాయకులు సంజీవ్ రెడ్డి,పుట్ట ఆంజనేయులు,లింగ భాస్కర్, మైసిగారి బాలకృష్ణ,కృష్ణమూర్తి, సంతోష్ గౌడ్,నరేష్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం

- కొట్టాల యాదగిరి - బీజేపి ఉడుత ఊపులకు భయపడేది లేదు
- కెసిఆర్ కుటుంబం పై అక్రమ కేసులు సిగ్గుచేటు
- సంకల్ప బలంతోనే వివిధ ప్రాజెక్టుల నిర్మాణం
- బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతో సమగ్రాభివృద్ధి సాధ్యం
- బిఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొట్టాల యాదగిరి ముదిరాజ్



మర్కూక్ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి) కేంద్రంలోని బిజెపి సర్కార్, ప్రధాని నరేంద్ర మోడీ ఉడుత ఊపులకు భయపడేది లేదని, అలాగే కెసిఆర్ కుటుంబంపై కక్షపూరితంగా నమోదు చేసిన కేసులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, నాచగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం వర్గల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి అమలుకు సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారం చేపట్టగా, ఇప్పటికే వంద రోజులు దాటుతున్నా అమలు చేయకపోవడం సిగ్గుచేటని నిలదీశారు. అంతేకాకుండా కెసిఆర్ సంకల్ప బలం, మాజీ మంత్రి హరీష్ రావు కృషి, అప్పటి కలెక్టర్, ఇప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి చొరవ ఫలితంగానే మల్లన్న సాగర్, కొ%శీ%డ పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. నిస్వార్థంగా సేవలందించే మంచి మనస్తత్వం కలిగిన వెంకటరామిరెడ్డిని గెలిపించుకుంటే గజ్వేల్ సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. పార్లమెంట్ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీ ప్రకటించినట్లు ఎద్దేవా చేశారు. రైతులు, యువత, వృద్ధులు, వితంతు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదని, రూ 500 బోనస్ వెంటనే ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అయితే వంద రోజుల్లో వివిధ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి పేదలను అధోగతిపాలు చేస్తుండగా, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 పార్లమెంటు స్థానాలు దక్కించుకోవడం ఖాయమని వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పడిగే రాజు, లింగ స్వామి, నరేష్, రమేష్, శేఖర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ దేవాలయంలో

# సీతారాములకు ఘనంగా మంగళ స్నానం



సీతారాములకు మంగళ స్నానం చేయించిన నారన్నగారి రామ్మోహన్ రెడ్డి దంపతులు

మర్కూక్ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి )మర్కూక్ మండలం వరదరాజపూర్ గ్రామంలోని వీర హనుమాన్ దేవాలయంలో నారన్న గారి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారాములకు మంగళ స్నానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం శ్రీరామనవమి ముందు రోజు సీతారాములకు మంగళ స్నానం చేయించే కార్యక్రమం కొన్ని సంవత్సరాలుగా అన్నవాయితీగా వస్తున్నది కావున ఈ సంవత్సరం రామ్మోహన్ రెడ్డి దంపతులకు ఈ అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్ భాగ్య భిక్షపతి మరియు పిఏసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, గౌరమ్మ గారి వెంకటరెడ్డి, కుంట సత్యం ముదిరాజ్, నరేష్ రెడ్డి, చిన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో నేను భాగస్వామ్యం అయినందుకు చాలా ఆనంద పడుతున్నాను. అదేవిధంగా పూర్వజన్మ సుకృతం అని కూడా అనుకుంటున్నాను ఎంతో మందికి ఇలాంటి అవకాశం రాదు నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సంతోషంగా చూడాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో రావికంటి అభిలాష్, బాపిరాజు ,అంతని నర్సింహులు ,కిషన్ ,ప్రభాకర్ రాజు ,ప్రవీణ్ 'సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పించే దిశగా యువత అడుగులు వేయాలి

- జోగిపేట పట్టణ స్థానిక సాయి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే
- ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్

అందోల్, (ప్రజాజ్యోతి) : అందోల్ జోగిపేట పట్టణంలోని స్థానిక సాయి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 2021-2024 డిగ్రీ పూర్తయిన విద్యార్థులను ఉద్దేశించి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ మీరు త్వరలో పోటీ ప్రపంచంలో అడుగు పెట్టబోతున్నారు. మీరు వెలుతున్న భయటి ప్రపంచంలో ఇతరులతో పోటీ తప్పకుండా ఉంటుంది. కానీ నీతో నీవే పోటీ పడుతూ ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే దిశగా అడుగులు వేయాలని, ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి మీరు ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసుకున్న మీ ప్రయాణం ఆ దిశగా ఉంటుందని ఆశిస్తూ మీ కలల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని కోరుకుంటున్నట్లు విద్యార్థులతో అన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సంబరాలు



**హుస్నాబాద్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో మంగళవారం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ విజయగిరి బిక్షపతి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆద్యంతం మాటలు, పాటలు, నృత్యాలతో విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రధానంగా నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరును తేవాలని అన్నారు. సమాజంలో మంచి హోదాను పెంపొందినుచుకునే లాగా ఉన్నత విద్య ద్వారా మంచి ఉద్యోగాలు సాదించి భవిష్యత్తును పదిలం చేసుకోవాలన్నారు. జిజ్ఞాస కార్యక్రమంలో గణితంలో రాష్ట్ర స్థాయి ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజిరెడ్డి, ఏలూరి కోమల, బూర్ల వేంకటేశ్వర్లు, రేణుక, పద్మ, రాజ్యలక్ష్మి, జ్యోత్స్న, సుమలత, నవీన్, శ్రీనివాస్, రమేష్, సదానందం బాబు, వీడ్కోలు సమావేశ నిర్వహణ కమిటీ బాధ్యులు వివేకానంద, వంశీ, వెంకటేష్, అస్మిత, కృష్ణవేణి, సౌజన్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష ఏదైనా విజయం శ్రీ చైతన్య విద్యార్థులదే

– పాఠశాల ప్రిన్సిపల్ తిరుమల్





**హుస్నాబాద్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ లో పాఠశాల నుండి 329 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా అందులో మొదటి బహుమతి అతీఫ్, రెండవ బహుమతి ఐశ్వర్య, మూడవ బహుమతి రోహిత్ నాయక్, నాలుగు, ఐదవ బహుమతులు శరత్, వివేక్ ఆల్ ఇండియా లెవెల్ లో శ్రీ చైతన్య విద్యార్థులు విజయ దంక మోగించారు. అంతేకాకుండా 77 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించగా 14 మంది జామెంట్రీ బాక్స్, 12 పౌచెస్, 12 పెన్సిల్ బాక్సస్, 6 కిడ్డి బాక్సస్, 2 స్మార్ట్ వాచ్, 1 లెనోవా టాబ్ తోపాటు 246 మందికి ప్రశంస పత్రాలు పొందడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో స్థానిక ఏసీపీ వాసాలా సతీష్ పాల్గొని విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి గొప్ప స్థాయికి వెళ్లాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తిరుమల్ మాట్లాడుతూ కేవలం తరగతి బోధన తోపాటు బాహ్య ప్రపంచంలో జరుగుతున్న అన్ని రకాల పోటీ పరీక్షలకు విద్యార్థులను వాటికి తగ్గట్టుగా శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు బహుమతులతో పాటు గోల్డ్ మెడల్స్ ప్రశంస పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం మధు, కోఆర్డినేటర్స్ మహాలక్ష్మి నాయుడు, విజయలక్ష్మి, ప్రిన్సిపల్ తిరుమల్, డీన్ తిరుపతి, ఐఎన్ టిఎస్ఓ ఇన్చార్జులు, ఏవో తిరుపతి, ఉపాధ్యాయ బృందం, తల్లి తండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐఏఎస్ సాధించిన తరుణ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 16 : (ప్రజా జ్యోతి)** పూడూరు మండలం మంచన్ పల్లీ గ్రామానికి చెందిన తరుణ్ యు.పి.ఎస్.సి పరీక్ష లో 231 ర్యాంక్ సాధించి ఐఏఎస్ గా ఎన్నిక కావడం తో వారి గ్రామానికి వెళ్ళి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సన్మానించారు. ఐఏఎస్ సాధించిన తరుణ్ పరిగి నియోజకవర్గానికి గొప్ప పేరు తెచ్చారని, తరుణ్ ను ఆదర్శంగా తీసుకుని అందరూ ఉన్నత శిఖరాలు చెరెట్టు యువత ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కోరారు. గతంలో తన సహకారం తో ఏర్పాటు చేసిన వి జిట్ కాలేజ్ లో ఇంజినీరింగ్ చదువుకొని తన లక్ష్యాన్ని చేరుకున్న తరుణ్ అందరికీ ఆదర్శం అని.. పేదరికం చదువుకు అడ్డు కాదని తరుణ్ నిరూపించారని తెలిపారు. ఈ కార్ర్యమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పెంటయ్య, అమ్రది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# పేద విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



**దోమ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో కటికే పందర్ జీ కుమారుడైన ఆదర్శ్ షాద్ నగర్ కళాశాలలో బి.ఎడ్ చదువుతున్నాడు.కానీ కళాశాలలో ఫీజు కట్టడానికి ఇబ్బంది ఉంది అని చెప్పడంతో కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి తన వంతుగా ఆర్థిక సాయం అందించి,మంచిగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాపల గూడెం మాజీ సర్పంచ్ లక్ష్మణ్, వెంకటయ్య, మహేష్, లక్షణ్ , లక్ష్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంటును అభివృద్ధి చేసింది బండి సంజయ్ కుమార్

– 12 వేల కోట్లతో కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి

– 100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు ఏమైంది

– బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు



**హుస్నాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** దేశంలో నరేంద్ర మోడీ పై అవకాలు, చవాకులు పేల్చుతున్నారని వారిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని బీజేపీ సీనియర్ నాయకులు బత్తుల శంకర్ బాబు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ చతికిలపడిందని అమలుకానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి దీక్ష చేయడంతో కాంగ్రెస్ పార్టీ మైండ్ బ్లాక్ అయి మతి భ్రమించి మాట్లాడుతున్నరన్నారు. అట్లానే కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్లమెంటు పరిధిలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పమన్న వారికి కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి కోసం 12 వేల కోట్ల రూపాయలు తీసుకోచ్చారని గుర్తు చేశారు. కరోన విపత్కర పరిస్థితుల్లో 50 లక్షలతో సహాయక చర్యలు చేపట్టి కరోనతో తల్లిదండ్రులు మరణించడంతో అనాథలైన పిల్లల కోసం 1.367 కోట్లు, ఫ్రంట్ లైన్ వారియర్స్ కోసం 5 కోట్లు ఖర్చు చేసి రోగులను, వారి కుటుంబాన్ని ఆదుకున్నారని, తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వంతెనల నిర్మాణం కోసం 1870 కోట్లు మంజూరి చేయించి, వంతెనల నిర్మాణం చేశారన్నారు. గ్రామా,గ్రామాన రోడ్ల విస్తరణ కోసం 32 రోడ్డు పనులు, 191.49 కిలోమీటర్లు రూ. 120.9 కోట్లు ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన ద్వారా గ్రామాల రోడ్లను అభివృద్ధి చేసిన ఘనత బండి సంజయ్ కుమార్ దే అన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో రైలు మార్గం ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ వ్యవస్థ అని గమనించి, రైల్వే కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను కలిసి కరీంనగర్ రైల్వే అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసి, కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు రూ. 51.80 కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని తెలిపారు. అలాగే కరీంనగర్, ఉప్పల్, గంగాధర రైల్వే స్టేషన్లో గూడ్స్ షెడ్ నిర్మాణం చేశారన్నారు. బల్లార్షా – ఖాజీపేట మూడవ రైల్వే స్టేషన్ నిర్మాణం, మనోహరాబాద్– కొత్తపల్లి నూతన రైల్వే లైన్ ఇలా అభివృద్ధికి తోడ్పడుతూ నిధులు తెచ్చి అభివృద్ధి చేశారన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వివిధ ప్రాంతాలకు కనెక్టివిటీ రోడ్డు మెరుగు పరచడానికి బండి సంజయ్ కుమార్ కృషి చేశారని రోడ్ల కోసం (సిఐఆర్ఎఫ్) నిధులు మంజూరు చేయించి 12 రోడ్లు 150.7 కిలోమీటర్లు రూ. 219.5 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇందుర్తి నుంచి సుందరగిరి వరకు సింగిల్ లైన్ రోడ్డును డబుల్ లైన్ గా మార్చి 10 కిలోమీటర్లు రూ. 15 కోట్లు, ఇందుర్తి నుంచి హుస్నాబాద్ వరకు డబుల్ లైన్ 16 కిలోమీటర్లు రూ. 24 కోట్లు, శనిగరం నుంచి సుందరగిరి వరకు 12 కిలోమీటర్లు రూ. 18 కోట్లు, కరీంనగర్ తీగలగుట్టపల్లి ఆర్ఓబీ నిర్మాణం కోసం రూ. 154. 74 కోట్లు మంజూరు చేయించి పనులు చేస్తున్నారని అన్నారు. జాతీయ రహదారులు నిర్మాణానికి బండి సంజయ్ కుమార్ గారు కంకణబద్ధులై జాతీయ రహదారి కరీంనగర్ నుంచి వరంగల్ 4 లైన్ రూ. 2146. 86 కోట్లు, కరీంనగర్ నుంచి జగిత్యాల 4లైన్ రూ. 2151.35 కోట్లు, ఎల్కతుర్తి నుంచి సిద్ధిపేట వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం రూ. 578.85 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్న జన నాయకులు బండి సంజయ్ కుమార్ అన్నారు. ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు పొందటం కోసం సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఎక్స్టెన్షన్ సెంటర్ కు రూ. 20 కోట్లు మంజూరు చేయించి, సాంకేతిక పరిజ్ఞానం, విద్యా అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని తెలిపారు. ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలకు అటానమస్ ఓదా కల్పించి శాతవాహన యూనివర్సిటీకి 12 బీ ఓదా తోపాటు యూనివర్సిటీ అభివృద్ధి కోసం రూ. 30.366 కోట్లు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశారన్నారు. రుక్మాపూర్ లో సైనిక్ పాఠశాలను ఏర్పాటు చేశారని అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలు తీసుకొని వచ్చి రూ. 12 వేల కోట్లతో కరీంనగర్ పార్లమెంటును అభివృద్ధి బాట పట్టించారన్నారు. కాంగ్రెస్ వల్ల ఈ ప్రాంతానికి ఏమి ప్రయోజనం లేదని తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టడం కోసం తంటాలు పడుతున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంటులో బండి సంజయ్ కుమార్ పై పోటీకి కాంగ్రెస్ నాయకులు జంకుతున్నారని, ఎంపీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు విమర్శలు మాని, కరీంనగర్ పార్లమెంటు, హుస్నాబాద్ నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ చతికిలపడి, ఎంపీ ఎన్నికల్లో విజయం సాధిస్తున్నామని పగటి కలలు కంటున్నారన్నారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపించాలని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, కరీంనగర్ గోంతును దేశ వ్యాప్తంగా వినిపించిన ఘనత బండి సంజయ్ కుమార్ దే అన్నారు.

# ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుండి ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరిన కేసీఆర్

**మర్కూక్ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి )** ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుండి సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ చౌట కూర్ మండలం సుల్తాన్పూర్ వద్ద నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు మాజీ సీఎం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తరలి వెళ్లారు మర్కూక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుండి వాహన కాన్వాయితో వెళ్లారు ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరిన కేసీఆర్ వాహనంపై ఎర్రవల్లి మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి బాలరాజు రాజేశ్వర్ రావ్ తదితర నాయకులు గులాబీ పూల వర్షం కురిపించారు.

